తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
29 మార్చి 2026
పేజీలు : 8
Follow :

## ఫిట్ లీడర్స్-ఫిట్ స్టేట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తాం

**❍ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్. 2026 కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణరావు, ఎంపీ చామల కిరణ్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఫిట్ లీడర్స్-ఫిట్ స్టేట్ అనే నినాదంతో మార్చి 28, 29 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మక్కాను సూచించారు.






## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ గంగారెడ్డి

**కమ్మర్పల్లి మార్చి 28(జనంసాక్షి )**
మండలంలోని హస కొత్తూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద చలివేంద్రన్నీ శనివారం రోజున సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి, మండల అభివృద్ధి అధికారి చింత శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణ సమయంలో ప్రజలు వడదెబ్బలు బారిన పడకూడ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సదాశివ్, ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయితీ కార్యదర్శి నవీన్ గౌడ్, పాలకవర్గ సభ్యులు పెద్ది సృజన్, కుందేటి శ్రీనివాస్, కనక నర్సయ్య, రాధారపు గంగాధర్, కల్లెడ కాశవ్వ, మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు బంగ్లా లింబాద్రి, గ్రామ ప్రజలు గడ్డం భాస్కర్, నోముల రమేష్, ఏలేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) పై మండల బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

**మల్లాపూర్, మార్చి28 (జనం సాక్షి)**
ఎస్ఐఆర్(ప్రత్యేక సమగ్ర సవరణ) పై మండల బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం శనివారం రోజు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. , ఇట్టి కార్యక్రమములో శిక్షణ ప్రత్యేక అధికారి బి. వినోద్, తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ బూత్ స్థాయి అధికారులకు ఎస్ఐఆర్ నందు వీరు నిర్వహించు పాత్రపై పలు సూచనలు చేసినారు, ఇట్టి కార్యక్రమం నందు జి. శ్రీనివాస్, గిర్దవార్ లు రాజేష్, అశోక్ , గ్రామ పాలన అధికారులు మండల స్థాయి బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి సిఐ సుబ్బారెడ్డి

**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**
ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి సూచించారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డు మాసోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వెహికల్ కు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని తెలిపారు. ఒకవేళ ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా వెళ్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బొప్పాపూర్ గ్రామంలో ఈజీఎస్ నిధుల మంజురుతో సిసి రోడ్డుకు భూమి పూజ

**ఎల్లారెడ్డిపేట, మార్చి 28, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఈజిఎస్ నిధులతో మంజురైన సిసిరోడ్డుకు శనివారం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే సాహెబ్ భూమి పూజ చేశారు. ఈజిఎస్ ద్వారా మిరపల్లి శ్రీనివాస్ ఇంటి నుండి కొండ రమేష్ ఇంటి వరకు సిసి రోడ్డుకు 25లక్షల రూపాయలు మంత్రి సీతక్క చొరువాతో మంజూరు చేయించిన ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్రవాక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అస్మతుల్లా హుసేన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎస్కె సాహెబ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అభివృద్ధి అనేది నిరంతర ప్రకియ అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయ్యాలనే ఉద్దేశంతో ఆరు గ్యారెంటీలతో పాటు అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ ముందుకు సాగుతుందని అన్నారు. ఇట్టి నిధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు చల్ల పద్మారెడ్డి, నీరటీ దేవవ్వ, భాను, ఇల్లెందుల రాజిరెడ్డి, ఏలూరి శ్రీనివాస్, కొండాపురం శ్రీనివాస్, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**ముస్తాబాద్ మార్చి 28 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రావడం జరిగింది అందులో భాగంగా మండలంలో ఉన్నటువంటి విలేకరులు ఆవదూతల శేఖర్, ధర్మపురి, చుంచు బాబు, ఎస్ ఎస్ కేబుల్ రాసమడుగు వెంకటేశ్వరరావు, కొమ్ము మహేష్ బాబు, మంత్రికి విన్నవించగా సానుకూలంగా స్పందించి. మండలంలో ప్రెస్ క్లబ్ కు నీదులు మంజూరు చేసి భవనాన్ని కట్టించ బాధ్యత నేనే తీసుకుంటానని విలేకరులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గోపి ,గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్, మల్లారం సంతోష్ , శీలం రాజు, పాల్గొన్నారు.



## ఇల్లందకుంట అపర భద్రాద్రిలో ఎమ్మెల్సీ సురభి వాణి ప్రత్యేక పూజలు..

**జమ్మికుంట, మార్చి 28 (జనం సాక్షి):**
అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా మాజీ ప్రధాని పివి నరసింహారావు కూతురు ఎమ్మెల్సీ సురభి వాణి శనివారం శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు శేషం వంశీధరాచార్యులు అర్చన చేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ పాలకమండలి సభ్యులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మర్రి రాంరెడ్డి,రాజేందర్, ఆలయ సిబ్బంది సురేందర్ రావు, మలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలి

## పెంటాకలాన్ మహాజన సభలో రైతుల డిమాండ్



**బోధన్, మార్చి 28 ( జనంసాక్షి ) :** ప్రభుత్వం యూరియాను యాప్ ద్వారా అందించడంతో రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల యాప్ ను యాప్ వెంటనే తొలగించాలని బోధన్ మండలం పెంటాకలాన్ మహాజనసభలో రైతులు డిమాండ్ చేశారు. శనివారం బోధన్ మండలం పెంటాకలాన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ ప్రత్యేక అధికారి ఏ.రవీందర్ అధ్యక్షతన మహాజనసభను నిర్వహించారు. అర్ధవార్షిక గణనకు సంబంధించిన జమా ఖర్చులను రైతుల సమక్షంలో సంఘ సీఈవో బాబా చదివి వినిపించి ఆమోదించారు. యూరియా యాప్ ను తొలగించి పాత పద్ధతిన యూరియా పంపిణీ చేయాలని, యూరియా ఎల్లవేళలా అందుబాటులో ఉంచుతూ నిరంతర ప్రక్రియగా యూరియా పంపిణీ జరిగే విధంగా చూడాలని, సహకార సంఘం భవనంపై నూతన భవనం నిర్మించాలని, సహకార సంఘ ఆవరణలో నీటి సమస్యను పరిష్కరించాలని, సంఘ పరిధిలోని గ్రామాలకు మాత్రమే యూరియా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవడం వంటి ప్రధాన అంశాలపై రైతుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో సహకార సంఘం కార్యదర్శి బాబా, సంఘ మాజీ చైర్మన్ రాజారెడ్డి, భూలక్ష్మి క్యాంప్ సర్పంచ్ బాల్ రెడ్డి, సంజీవ్ కుమార్, సుదర్శన్, పోతారెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, దండు పీరయ్య, సంఘ పరిధి గ్రామాల రైతులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాలూరలో ముగిసిన వార్డు మెంబర్ల శిక్షణ

## సర్టిఫికెట్లను అందించిన ఎంపీడీవో శ్రీనివాస్



**బోధన్, మార్చి 28 ( జనంసాక్షి ) :** సాలూర మండలంలోని గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు గత ఐదు రోజుల నుండి ఇస్తున్న శిక్షణ శనివారంతో ముగిసింది. శిక్షణ పొందిన వార్డు మెంబర్లకు ఎంపీడీవో శ్రీనివాస్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్ల పాత్ర, వారి విధులు, వారు చేపట్టే పనుల గురించి శిక్షణ తరగతులలో నిష్ణాతులచే తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. అందువల్ల వార్డు మెంబర్లు ఐదు రోజుల పాటు తీసుకున్న శిక్షణను తమ గ్రామ పంచాయతీలో వాటిని అమలు చేయాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే వార్డు మెంబర్ల పాత్ర కీలకంగా ఉంటుందని ఎంపీడీవో శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శ్రీనివాస్, రాజశేఖర్, ప్రణవ్, నాగ రాజు తో పాటు వార్డ్ మెంబర్లు ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్

## క్యాలెండర్ ఆవిష్కరించిన జిఎం లలిత్ కుమార్

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ 140/ 2018 నూతన క్యాలెండర్ నుఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. స్థానిక ఆర్జీవన్ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ 140/ 2018 నూతన క్యాలెండర్ ని అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వరరావు మరియు జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆర్జీవన్ కన్వీనర్ ఆరెపల్లి హరీష్, లైసెన్ ఆఫీసర్ దుంత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ , ఎస్టీలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చూపిస్తానని అసోసియేషన్ సభ్యులకు జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధికారులు ఎస్ ఓ టు జిఎం చంద్రశేఖర్, డీజీఎం పైడిశ్వర్,చిలుక శ్రీనివాస్, టు ఇంక్లైన్ పిట్ సెక్రెటరీ మహంకాళి తిరుపతి , అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జనగామ జస్వంత్ , కోడి వికాస్,శ్రీకాంత్,లింగయ్య,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# విదేశానికి వెలుగునిచ్చే

## సింగరేణి కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించాలి

## టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి జీడికే టు ఇంక్లైన్ కు శనివారం వచ్చారు.గని కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెట్టి వారందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి తీసి దేశానికి వెలుగునిచ్చే" సింగరేణి కార్మికులకు ప్రతి నెల మెడికల్ బోర్డులు నిరంతరాయంగా నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ చేయబడిన కార్మిక వారసులకు తక్షణమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. జులై, నవంబర్ నెలలో అర్హత కలిగి అనారోగ్యంతో విధులు నిర్వహించలేని కార్మికులకు అన్ఫిట్ చేయలేదన్నారు.వారికి తిరిగి వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. విజిలెన్స్, మారుపేరుల సమస్యను పరిష్కరించాలని సూచించారు.మెడికల్ బోర్డు రద్దుకై సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను విరమించుకోవాలనీ డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాల కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్న రెండు వేలకు పైగా కార్మికులకు న్యాయం చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 50 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు హామీ ఇచ్చేయని తెలిపారు. వీరి మాట నమ్మిన కార్మికులు మోసపోయారన్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో అనేక మెడికల్ బోర్డు నిర్వహించి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించామని గుర్తు చేశారు. టీబీజీకేఎస్ మాత్రమే కార్మికుల హక్కులను పరిష్కరించగలిగిందని తెలిపారు. ఇప్పటికైనా విచారణ పేరుతో మెడికల్ బోర్డు నిర్వహించకుండా నిలిపివేయడానికి ఖండిస్తున్నాం. తప్పులు జరిగితే దోషులను శిక్షించండి. కానీ విచారణ పేరుతో మెడికల్ బోర్డుని నిలిపివేయడం సరైనది కాదు. తక్షణమే "మెడికల్ బోర్డు" నిర్వహించి అర్హులైన వారందరినీ అన్ఫిట్ చేసి వారి వారసులకు ఎలాంటి జాప్యం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు అనంతరం మేనేజర్ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమానికి వడ్డేపల్లి శంకర్ ఆర్జీవన్ వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షత వహించగా నాయకులు మాదాసి రామ్మూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్, నూనె కొమురయ్య సెంట్రల్ గవర్నమెంట్ వైస్ ప్రెసిడెంట్, దూట శేషగిరి బ్రాంచ్ సెక్రటరీ, ఉప్పులేటి తిరుపతి ఫిట్ సెక్రెటరీ, మరియు మీసా రాజు, పూర్ణ చందు, భాస్కర్ ,వేణు, నరేష్, శ్రీకాంత్ ,అభిషేక్, రవి, ప్రసాద్, ప్రవీణ్, సుల్తాన్, మధు, రమేష్, తిరుపతి, రాహుల్, సుకుమార్ పాల్గొన్నారు. అంతేగాకుండా ఆర్జీవన్ డివిజన్లోని అన్ని బావులు మరియు డిపార్ట్మెంట్లలో కూడా నల్ల బ్యాడ్జీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సెంట్రల్ నాయకులు పోలాడ శ్రీనివాసరావు, మోదంపల్లి రాజేశం, మురళి, ఉప్పులేటి తిరుపతి, దిడ్డి లక్ష్మణ్, వాసర్ల జోసెఫ్, జనగాం మల్లేష్, అడ్డగట్ల గోపి, పుప్పాల రవీందర్, కొయ్యడ మల్లేష్, అప్సర్ పాషా పులిపాక శంకర్, రొడ్డ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న దూరమైనా సీట్ బెల్ట్ ధరించండి

## ప్రాణ రక్షణలో కీలక పాత్ర

## సీపీ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, జనంసాక్షి :**రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు రామగుండం కమిషనరేట్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' ఫేజ్-××× కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చౌరస్తా వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల ప్రాణ రక్షణ ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 70 శాతం కేసుల్లో సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే తీవ్రమైన గాయాలు లేదా ప్రాణనష్టం జరుగుతున్నట్లు తెలిపారు.సీట్ బెల్ట్ వినియోగం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాపాయం గణనీయంగా తగ్గుతుందని వివరించారు.ఫోర్ వీలర్ వాహనాల్లో ఎయిర్ బ్యాగులు ఉన్నప్పటికీ,సీట్ బెల్ట్ ధరించకపోతే అవి సమర్థవంతంగా పని చేయవని స్పష్టం చేశారు.కాబట్టి ఎయిర్ బ్యాగులు ఉన్నా లేకపోయినా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనం కొనుగోలు సమయంలో ప్రజలు అధునాతన భద్రతా సదుపాయాలు కలిగిన మోడళ్లను ఎంచుకోవాలని, ముఖ్యంగా ఎయిర్ బ్యాగులు,సీట్ బెల్ట్ రిమైండర్లు వంటి భద్రతా లక్షణాలను పరిశీలించాలని సూచించారు.చిన్న దూరమైనా,పెద్ద దూరమైనా ప్రతి ప్రయాణంలో సీట్ బెల్ట్ ధరించడం అలవాటు చేసుకుంటే దాదాపు 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని, ఒకవేళ ప్రమాదం జరిగినా ప్రాణనష్టం లేకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డు భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాహనదారులను సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు,ఎస్ఐలు రమేష్,అనూష, మనోహర్,ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్, రామరాజు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్త మీస శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



**ముస్తాబాద్ మార్చి 28( జనం సాక్షి)**బిజెపి కార్యకర్తకు అండగా ఉంటుంది అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి పండి సంజయ్ మండల కేంద్రంలోని కరుడుగట్టిన బిజెపి కార్యకర్త మీస.శంకర్ మూడు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. మృతి భార్య భాగ్యమ్మ, కొడుకు శ్యామ్ ను, ఆ యొక్క కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోని గోపి, మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్, గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోంది



**తంగళ్ళపల్లి మార్చ్-28 (జనం సాక్షి).**ఏటా 125 రోజులపాటు పని కల్పించాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చినా,తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 92 వేల జాబ్ కార్డులుంటే సగటున 50 రోజులలోపు మాత్రమే పని కల్పిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజుల పని కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం సిరిసిల్ల లోని తంగళ్లపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవాలను ధార్మిక చింతనతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది.ఏ గ్రామం వెళ్లినా,ఏ ఆలయం వెళ్లినా సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలతో కళకళలాడాయి. తంగళ్లపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది.జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఏడాది నా పార్లమెంట్ నియోజకవర్గంలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను నిర్మించినం.మొత్తంగా చూస్తే ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం.ఈసారి ( 2026-27) కేంద్ర బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిq VB-G RAM + పథకానికి 95 వేల 692 కోట్లను కేటాయించినం. గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ లో ఈ ఒక్క పథకానికే 40 శాతం నిధులు కేటాయించినం. మన తెలంగాణ విషయానికొస్తే... ఈ పథకం కింద 3 వేల కోట్లకుపైగా నిధులు వచ్చే అవకాశముంది. రాష్ట్రంలో సుమారు 32 లక్షల జాబ్ కార్డ్ హోల్డర్లు ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారు. ఏటా 125 రోజులపాటు పని కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినం. కానీ తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. ముఖ్యంగా సిరిసిల్ల జిల్లాలో ఆశించిన స్థాయిలో పనిదినాలు కల్పించలేకపోతున్నారు. ఈ జిల్లాలో 92 వేల జాబ్ కార్డులుంటే సగటున 50 రోజులలోపు మాత్రమే పని కల్పిస్తున్నారు. 6 వేలలోపు కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని దినాలు కల్పించారు. ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజుల పని కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరుతున్నా... ఈ పథకానికి అయ్యే వ్యయంలో 60 శాతం నిధులను కేంద్రం ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను సైతం జాప్యం లేకుండా 40 శాతం నిధులను విడుదల చేయాలని కోరుతున్నా.పంచాయతీలకు, మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదు. కానీ నిత్యం కేంద్రంపై దుమ్మెత్తి పోయడం అలవాటైంది.మోదీ ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా కావాల్సినన్ని ఎరువులను సరఫరా చేస్తున్నా... వాటిని అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ద పెట్టడం లేదు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి లాగుల తొండలు విడుస్తా అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను దారి మళ్లిస్తున్నారు .కల్వ కుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పెట్టడాన్ని హర్షిస్తున్నాం. ఇది ప్రజాస్వామ్య దేశం. ఎవరైనా పార్టీ పెట్టొచ్చు. ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీలకే మనుగడ ఉంటుంది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి వేణి గోపి,స్థానిక సర్పంచ్ రాగుల రాజిరెడ్డి, నాయకులు వికాస్ రావు, శ్రీధర్ రావు ,బిజెపి మండలనాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**ముత్తారం మార్చి 25(జనంసాక్షి)**తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో శుక్రవారం పల్లె గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారంపల్లె గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి మంత్రి ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్ళపెల్లి కుమార్,ఉపసర్పంచ్ దొంతుల రాకేష్,వార్డు సభ్యులు ధాంపెల్లి సారయ్య, కోమల తిరుపతి,కలవేన దేవరాజ్, నాయకులు సల్పులసారయ్య,రాజయ్య,బుర్ల మధుకర్ తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు మళ్లీ సీఎంగా కేసీఆర్ రావాలి

### శ్రీ వెంకటేశ్వర స్వామివారినీ వేడుకున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ రాష్ట్రానికి మళ్లి కేసీఆర్ సిఎంగా రావాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఏ డువారాల తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనంలో భాగంగా నాలుగవ శనివారం తిరుపతి అలపిరి మెట్ల ద్వారా నడక మార్గానా తిరుమల చేరుకుని తలనీలాలు స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రాక్షస పాలన నుండి ప్రజలను విముక్తి చేసి మళ్లీ తెలంగాణ సీఎంగా కేసీఆర్ రావాలని కోరారు. తెలంగాణ జాతిపిత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఎళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందించారని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో దూసుకుపోయుందని దేశానికి ఆదర్శంగా తెలంగాణను మార్చిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని,నన్ను నమ్ముకున్నా వారి బాధలు తీర్చే శక్తిని స్వామి వారు ప్రసాదించాలన్నారు. రామగుండం నియోజకవర్గం లోని సకల జనుల ప్రజల బాధలు సమస్యలు పరిష్కారం కావాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండే విధంగా ఆశీర్వదించాలని స్వామి వారి వేడుకున్నానట్లు తెలిపారు.

# జిల్లాలోని ఫీల్డ్ ట్రైన్స్‌కు శిక్షణ కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనం సాక్షి)** .అదనపు కలెక్టర్ విక్టర్ ఆద్వర్యం లో జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 28నుండి 30 వరకు.ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ ఆదేశాల మేరకు సెన్సస్--2027కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన,కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు శిక్షణా కార్యక్రమం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో శనివారం నిర్వహించడం జరిగింది హైదరాబాద్‌లోని తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ డైరెక్టర్ సూచనల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా ,గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, జనాభా గణన 2027 పనులకు కేటాయించిన అధికారులకు ముందస్తు శిక్షణ ఇవ్వబడుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 28 నుండి 30 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఐడిఓసి సమావేశ మందిరంలో మూడు రోజులపాటు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు కొనసాగుతుందని వెల్లడించారు.

# నీటి సరఫరా పైపులైన్లలో లీకేజీలను అరికట్టేందుకు చర్యలు

### నగర మేయర్ మహంకాళి స్వామి..



**గోదావరిఖని, జనంసాక్షి :**నీటి సరఫరా పైప్ లైన్లలో లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శారదా నగర్ పి జి కళాశాల ఎదుట డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ లలో ఏర్పడిన లీకేజీలను మరమ్మత్తు చేస్తున్న పనులను శనివారం ఆయన అక్కడే కూర్చొని పర్యవేక్షించారు. లీకేజీ కారణంగా ప్రశాంత్ నగర్ నుండి పవర్ హౌజ్ కాలనీ వరకు దాదాపు నాలుగు డివిజన్ లలో నీటి సరఫరా కు అంతరాయం ఏర్పడినందున సాయంత్రం లోపు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రేపటి నుండి నీటి సరఫరా యధాతథంగా కొనసాగాలని ఆదేశించారు. లీకేజీ ఎవరు గుర్తించినా ఫోన్ నెం . 9392483959 కు సమాచారం లేదా ఫోటో తీసి లొకేషన్ వాట్సాప్ చేయాలని అన్నారు. మునిసిపల్ సేవలకు సంబందించి ఏ లోపం తలెత్తినా పై నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ప్రతి కనెక్షన్ కు నీటి సరఫరా నిలిపివేసే వాల్వ్ అమర్చుకోవాలని సూచించారు. ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని వేసవి కాలంలో నీటి కొరత ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పదవ తరగతి పరీక్షలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనం సాక్షి)**పరీక్షా కేంద్రాలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర,పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హై స్కూల్ మరియు జీవధాన్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర, స్వయంగా సందర్శించి, అక్కడి ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ తనిఖీ చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్నట్లు నిర్ధారించుకొని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163163 బి ఎన్ ఎస్ సెక్షన్ కచ్చితంగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతి కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత కొనసాగించాలని స్పష్టం చేశారు.అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ఎస్‌హెచ్ఓ నరహరి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



**మల్లాపూర్ మార్చి28 (జనం సాక్షి)**జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రోడ్లకు భూమి పూజ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో సిసి రోడ్ 13 లక్షల రూపాయలకు మరియు వెంకటాపు గ్రామంలో 10 లక్షల సిసి రోడ్లకు, సాతారం,చిట్టాపూర్ గ్రామంలో నూతన గృహప్రవేశం మరియు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు అయినా వాటికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలా జలపతి రెడ్డి, మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, గొర్రెపల్లి సర్పంచి వెంకటరెడ్డి, వెంకట్రామిరెడ్డి సర్పంచి కనుమల వెంకటేష్, సాతారం గ్రామ సర్పంచ్ కిషన్ గౌడ,మండల పోరం ఉపసర్పంచ్ అధ్యక్షుడు గడ్డం సోమారెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్ మాట్ల సోమయ్య ఆత్మ కమిటీ జిల్లా సభ్యులు కంచ రాజుగారు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జీడీకే. ఓసీపీ-5లో హెచ్ఎంఎస్ గేటు మీటింగ్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి జీడికే. ఓసి-5లో హెచ్ఎంఎస్ పిట్ కార్యదర్శి రామ్ మోహన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెసీసీఐ సభ్యులు, హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ ఆరేల్లి పోషం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏఐటియుసిలో విపరీతమైన అవినీతికి అడ్డగా మారిందన్నారు.కార్మికుల సమస్యలు పక్కకు పెట్టీ సొంత లాభం తప్ప ఏది పరిష్కారం కాలేదు అన్నారు. కార్మికులను పక్కన పెట్టిన సంఘం నుండి బయటకు వచ్చి కార్మికుల పక్షాన కొట్లాడుతున్నందున, హెచ్ఎంఎస్ తో కలసి శనివారం కార్మికుల కోసం పోరాటం చేసే అవకాశం వచ్చిందన్నారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ఎప్పుడో ముగిసిందన్నారు. వాళ్ళు ఇచ్చిన ప్రతి హామీ కూడా అలానే ఉందన్నారు.మెడికల్ బోర్డు లేదు, సింగరేణి నీ షేవ్ చేసి ఇప్పుడు సేవ్ సింగరేణి అని ఏ మొహం పెట్టుకుని కార్మికుల దగ్గరికి వస్తున్నారన్నారు.రెండు సంవత్సరాలలో ఏ సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. మేమోరండలు ఇవ్వడం తప్ప చేసింది ఏమిలేదన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ పల్లె క్రాంతి కుమార్, పిట్ కార్యదర్శి రామ్ మోహన్, సహాయ పిట్ కార్యదర్శి సార్ల తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుమార్ స్వామి, జీడికే.2వ గని పిట్ కార్యదర్శి రాంచందర్, సిహెచ్ పి పిట్ కార్యదర్శి వరప్రసాద్, ఓసిపి-5 నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, మధు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో రెవిన్యూ అధికారులుతనిఖీలు



**ముత్తారం మార్చి 28(జనంసాక్షి)** ముత్తారం మండలంలోని 15 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రేషన్ దుకాణాల్లో రెవిన్యూ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.శనివారం ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కమిటీలుగా ఏర్పడి గ్రామాలలో తనిఖీలు నిర్వహించి బియ్యం స్టాక్ వివరాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రాజబాబు,నరేన్ సాయి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందజేసే ఉచిత బియ్యం పంపిణిలో అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్లు సకాలంలో ప్రజలకు బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపిఓలు భాస్కర్,శారద,కుమారస్వామి,సదయ్య,కరుణాకర్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్ఎస్ఎస్ ఆర్థిక సహాయం



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక మల్లికార్జున్ నగర్ కు చెందిన మెకానిక్ జాఫర్ గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తన కాలు విరిగిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న జాఫర్ కుటుంబానికి వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ లు గడవేన సునీత,డా, సదానందం సహకారంతో నిత్యవసర సరుకులు అందిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ హాజరై మాట్లాడారు. సమస్య ఎక్కడ ఉంటుందో తమ వెలుగు సంస్థ తమ వంతు గా సహాయం అందిస్తూ రావడం జరుగుతుందని సురభి శ్రీధర్ తెలిపారు. గోదావరిఖని మల్లికార్జున్ నగర్ చెందిన టూ వీలర్ మెకానిక్ జాఫర్ 20 సంవత్సరాలుగా మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ రావడం జరిగింది అని. గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తన కాలుకు విరిగిపోయి నడవలేని పరిస్థితిలో ఉండి మంచానికే అంకితం కావడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని. వైద్య ఖర్చు లకోసం డబ్బులు పెట్టుకునే స్తోమత లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తెలుసుకొని జాఫర్ కుటుంబానికి తమ వంతు సహాయంగా తమ సంస్థ ఆర్గనైజర్ ల సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే జాఫర్ వైద్య ఖర్చులకోసం సహాయ సహకారాలు అందించాలని సురభి శ్రీధర్ కోరారు. కార్యక్రమంలో సామాజిక సేవకురాలు ఉరకొండ రజిత, జాఫర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో జాతీయలోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనం సాక్షి)**జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రారంభ సమావేశం కామారెడ్డి ప్రధాన జిల్లా న్యాయమూర్తి కోర్టు హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. చి. వి. ఆర్. ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ వివాదాలను స్నేహపూర్వ కంగా పరిష్కరించేందుకు ఉత్తమ వేదికగా నిలుస్తాయని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో ఇవి అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా, ఆయన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987,1995లో అమల్లోకి వచ్చినది ప్రాముఖ్యతను వివరించి, మహాత్మా గాంధీ సిద్ధాంతాల ఆధారంగా లోక్ అదాలత్ ఏర్పాటయ్యాయని తెలిపారు. న్యాయ వ్యవస్థపై ఉన్న భారం తగ్గించడంలో, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలో లోక్ అదాలత్ లు ముఖ్యమైన సాధనమని అన్నారు.ప్రధాన జిల్లా న్యాయమూర్తి చైర్మన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి మార్గదర్శకత్వంలో శనివారం జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించ బడింది. కామారెడ్డి, బాన్స్వాడ, బిచ్కుంద , ఎల్లారెడ్డి కేంద్రాలలో మొత్తం 8 లోక్ అదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ లోక్ అదాలత్‌లో సివిల్ వివాదాలు, రాజీ చేసుకునే క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, భూ వివాదాలు, ప్రామిసరీ నోట్ కేసులు, ఆస్తి వివాదాలు, కార్మిక సమస్యలు, ప్రీ-లిటిగేషన్ కేసులు విస్తృతంగా పరిష్కరించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, లోక్ అదాలత్ రెండు పక్షాలకు లాభదాయకమైన విన్-విన్ పరిష్కారం అందిస్తాయని, దీని ద్వారా సమయం, ధనం, మానసిక ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ బంధువులు, స్నేహితులకు కూడా లోక్ అదాలత్ విధానం గురించి అవగాహన కల్పించాలని కోరారు.అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో ప్రీ-సిట్టింగ్ చర్చలు, మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కరించబడుతున్నాయని, ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి టి. నాగరాణి సభకు స్వాగతం పలికి, లోక్ అదాలత్ ల ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత న్యాయ సేవల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, ప్రభుత్వ శాఖలు అందించిన సహకారం కీలక పాత్ర పోషించింది. లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చిన పక్షాలకు సెటిల్‌మెంట్ ఆర్డర్లు వెంటనే అందజేయబడినాయి.ఈ కార్యక్రమంలో డా. సుమలత సీనియర్ సివిల్ జడ్జి,కె. సుధాకర్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, బి. దీక్ష మొబైల్ మేజిస్ట్రేట్,చంద్రశేఖర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్, ఎ.పి.పి.ఓ. రజిని, సభ్యులు సిద్ధా బేగం, జగన్నాథం,శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంథ్య నాయక్, సూపరింటెండెంట్లు భుజంగరావు, వెంకట్ రెడ్డి,చంద్రసేన్ రెడ్డి,ఖాన్,శ్రవణ్,పరా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి అన్ని వర్గాల ప్రజలు లోక్ అదాలత్ లను వినియోగించుకొని త్వరిత, తక్కువ ఖర్చుతో కూడిన, శాశ్వత, స్నేహపూర్వక న్యాయ పరిష్కారాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన అన్ని భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

## పిల్లలకు పలు అంశాల శారీరక సామర్థ్య పరీక్షల నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనం సాక్షి)**వైస్ చైర్మన్, మెనెజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ వారి ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో శనివారం నాడు ఇందిరా గాంధీ స్టేడియంలో, కామారెడ్డి జిల్లా కేంద్రం నందు తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్స్ లో నాల్గవ తరగతి అడ్మిషన్స్ కొరకు జిల్లా స్థాయి సెలెక్షన్స్ ప్రక్రియ జిల్లా యువజన, క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహి ంచబ డినవి. ఈ ప్రక్రియలో 9 అంశాల నందు పిల్లల శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించబడినవి. ఈ పోటీల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన 25 మండలాల నుండి దాదాపు 80 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి సామర్థ్యములను నిరూపించుకోవటం జరిగింది. వీరిలో రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక కొరకు ఎంపిక అయిన 10 మంది విద్యార్థిని 10 విద్యార్థులు ఎంపిక చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమ ంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ. హీరాలాల్, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ ఎస్ జి ఫ్ సెక్రటరీ, పి.వెంకట్, నాయబ్ రసూల్ క్రీడా స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కమిటి మెంబెర్స్ నిర్వహించుటకు సహకరించిన వ్యాయమ ఉపాధ్యాయులు సాయి మౌర్య , వై నర్సింహారెడ్డి, నరేష్ రెడ్డి, అనిల్ కుమార్, లక్ష్మన్ రాథోడ్, పి.అశోక్, కేసురేష్, జె మోహన్ రెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి, బి అరుణ, కే. స్వప్న , యం. విజయ లక్ష్మి, బి. పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజనసభ

## హాజరైన కొండూరి రవీందర్రావు




**గంభీరావుపేట మార్చి 29(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజు మహాజనసభ నిర్వహించారు ముఖ్యఅతిథిగా నాఫ్స్కోబ్‌చైర్మన్ కొండూరి రవీందర్రావు హాజరైనారు, సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అనేది ముఖ్యంగా రైతులకు ఎంతో తోడ్పాటు అందజేస్తుందని, దీనివల్ల అనేక లాభాలు చేకూరుతాయని రైతులు పంట మార్పిడి చేసుకుంటే బాగుంటుందని వరి కాకుండా పామాయిల్ తో కూడా లాభాలు ఉంటాయని దీని దిశగా రైతులు ఆలోచన చేయాలని, వ్యవసాయానికి పాడి చాలా ముఖ్యమని వరి వల్ల కోతుల బెడద తో చాలా ఇబ్బంది పడుతున్నారు రైతులకు పంట మార్పిడి వల్ల లాభసాటి పామ్ ఆయిల్ పెంపకాలు చేయాలని సూచించారు ప్రభుత్వాలు కూడా పెంపకానికి సబ్సిడీలు ఇస్తున్నట్టు తెలిపారు, కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క లావాదేవీలను తెలియజేశారు, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యవసాయ బ్యాంకు నుండి వడ్ల కొనుగోలు చేయాలని తీర్మానం చేయించారు, ఈ కార్యక్రమంలో, వ్యవసాయ సంఘ ఇన్చార్జి, బోనోతు రాములు కార్యదర్శి రాజిరెడ్డి, పాటు,మాజీఉపాధ్యక్షులు రామాంజనేయులు, మాజీడైరెక్టర్లు, రాజేశ్వర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# బీసీలకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ

## అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి ):** బీసీలకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని, వారి పదేళ్ల పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదని, బీసీ ల గురించే మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏ అంశంలోనూ బీఆర్ఎస్ సభ్యులకు చిత్తశుద్ధి లేదని, అందుకే... ముఖ్యమైన అంశాలపై హౌజ్ లో చర్చ జరుగుతుంటే వాకౌట్ చేస్తున్నారని విమర్శించారు. వాకౌట్ చేస్తే రోజంతా చేయాలి ... కానీ... ఇలా బయటకెళ్లి, మళ్లీ అలా హౌజ్ లోకి వస్తున్నారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అది మర్చిపోవొద్దు అని అన్నారు. బీసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు మేం బీసీ రిజర్వేషన్లపై ఓ అడుగు ముందుకేస్తే.... వాళ్లేమో అక్కసుతో పది అడుగులు వెనక్కి లాగే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలపై నిజంగా ప్రేమ ఉంటే ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సలహాలు ఇవ్వండి... స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇన్నోవాలు సమకూర్చడమే పోలీస్ సంక్షేమమా...?, పోలీసుల సంక్షేమానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంటే... ఏం చేయడం లేదంటూ మమ్మల్ని విమర్శించడం ఎంత వరకూ సమంజసం.. అని ప్రశ్నించారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని, ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు... వాళ్లతో మాట్లాడేందుకు ఒక్కరంటే ఒక్కరూ వెళ్లలేదు. అలాంటి మీరా ఇప్పుడు మాట్లాడేది.? అని నిలదీశారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టించింది మా ప్రభుత్వం అని అన్నారు.

# గంటసేపు ఎర్త్ అవర్ పాటించాలి

## జీఎం డి లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి** పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఉద్యోగులందరూ గంటసేపు ఎర్త్ అవర్ పాటించవలసిందిగా ఆర్ జీవన్ జీఎం డి.లలిత కుమార్ కోరారు. శనివారం రాత్రి 8:30 నుండి 9:30 గంటల వరకు జరిగే ఎర్త్ అవర్ 2026, "భూమి కోసం అతిపెద్ద గంట" అనే ఇతివృత్తంతో తన 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ సంవత్సరం ప్రచారం సామాజిక చర్యకు ప్రాధాన్యతనిస్తూ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని అనవసరమైన లైట్లను "ఆపివేయాలని", కార్బన్ పాదముద్రను తగ్గించాలని మరియు సానుకూల పర్యావరణ చర్యలకు 60 నిమిషాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం మార్చి నెల చివరి శనివారం నాడు, రాత్రి 8:30 నుండి 9:30 గంటల వరకు దాదాపు 190 పై చిలుకు దేశాలలో ఒక గంట పాటు తమ అనవసరమైన లైట్లను ఆపివేయమని వ్యక్తులను, సంఘాలను, గృహాలను మరియు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఇది భూమి పట్ల వారి నిబద్ధతకు చిహ్నంగా ఉంటుంది. 2 రోజుల క్రితవి ఆ గంట సమయంలో పుస్తకాలు, బట్టలు మరియు మరెన్నో వస్తువులను ఇచ్చిపుచ్చుకోండి! వీలైతే, ఎక్కువ మందిని ఇందులో భాగస్వాములను చేయడానికి ప్రయత్నించండి.. పార్కులో లేదా ప్రకృతిలో నడవండి. ప్రకృతిలో లీనమవడం మీకు ఆనందాన్ని, సౌకర్యాన్ని అందిస్తుందన్నారు. మీ ఎలక్ట్రానిక్ పరికరాలను ఇంట్లోనే వదిలేయాలని జీఎం తెలిపారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎమ్మార్వో



**మల్యాల మార్చి 28 (జనం సాక్షి )** మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల,తాటి పెల్లి గురుకుల పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఎమ్మార్వో వసంత శనివారం పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మార్వో వెంట ఆర్ఐ రాణి సిబ్బంది ఉన్నారు.

# జీడీకే. ఓసీపీ-5లో హెచ్ఎంఎస్ గేటు మీటింగ్



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి జీడికే. ఓసి-5లో హెచ్ఎంఎస్ పిట్ కార్యదర్శి రామ్ మోహన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెసీసీఐ సభ్యులు, హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ ఆరెల్లి పోషం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏఐటియుసిలో విపరీతమైన అవినీతికి అడ్డగా మారిందన్నారు. కార్మికుల సమస్యలు పక్కకు పెట్టి సొంత లాభం తప్ప ఏది పరిష్కారం కాలేదు అన్నారు. కార్మికులను పక్కన పెట్టిన సంఘం నుండి బయటకు వచ్చి కార్మికుల పక్షాన కొట్లాడుతున్నందున, హెచ్ఎంఎస్ తో కలసి శనివారం కార్మికుల కోసం పోరాటం చేసే అవకాశం వచ్చిందన్నారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ఎప్పుడో ముగిసిందన్నారు. వాళ్ళు ఇచ్చిన ప్రతి హామీ కూడా అలానే ఉన్నదన్నారు. మెడికల్ బోర్డు లేదు, సింగరేణి నీ షేవ్ చేసి ఇప్పుడు సేవ్ సింగరేణి అని ఏ మొహం పెట్టుకుని కార్మికుల దగ్గరికి వస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలలో ఏ సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. మేమోరండలు ఇవ్వడం తప్ప చేసింది ఏమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ పల్లె క్రాంతి కుమార్, పిట్ కార్యదర్శి రామ్ మోహన్, సహాయ పిట్ కార్యదర్శి సార్ల తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుమార్ స్వామి, జీడికే.2వ గని పిట్ కార్యదర్శి రాంచందర్, సిహెచ్ పి పిట్ కార్యదర్శి వరప్రసాద్, ఓసిపి-5 నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, మధు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీరోడ్డు పనులకు శంకు స్థాపనచేసిన కేంద్ర సహాయ మంత్రి బండిసంజయ్

**ముస్తాబాద్ మార్చి 28 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో పర్యటనలో భాగంగా శనివారం ముస్తాబాద్ మండలానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయశాఖమంత్రి బండి సంజయ్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రములో 13లక్షల వ్యయంతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ కాలనీలో 7.50 లక్షల వ్యయంతో మురికి కాలువల నిర్మాణానికి శంకు స్థాపన చేసి,ఇటీవలే మరణించిన బీజేపీ సీనియర్ నేత మీసా శంకర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రతి బిజెపి కార్యకర్తకు అండగా ఉంటుంది బిజెపి అన్నారు. అనంతరం ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఇంటి వద్ద హనుమాన్ స్వాములకు ఏర్పాటుచేసిన భిక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోని గోపి, బిజెపి మండల అధ్యక్షులు సొల క్రాంతి కుమార్, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, మల్లారం సంతోష్ రెడ్డి, మింగని మహేందర్, వేణు, సింగాపురం సత్తయ్య, గోపి ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపిటిఓ లక్ష్మణ్, పంచాయతీరాజ్ ఏఈ, ఇనయ్ తుళ్ళ, పంచాయతీ ఈవో రమేష్ ,



# అంగరంగ వైభవంగా కలియుగ దైవం రాములోరి పట్టాభిషేకం



**జమ్మికుంట,మార్చి 28 (జనం సాక్షి) :** ఇల్లందకుంట అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఆలయ వేద పండితులు శేషం వంశీధరాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచరణల మధ్య భక్తుల రామానామ స్మరణలతో కనుల పండుగగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో దేవాలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు తో పాటు పాలకవర్గం కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి

## గుంజపడుగు సర్పంచ్ దండేవేన సంధ్యా బానేష్



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం గ్రామ సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం చిన్నపిల్లలకు సర్పంచ్ దంపతుల చేతుల మీదుగా అన్నప్రాసన చేశారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం,పరిశుభ్రత, పారిశుధ్యం పై అవగాహన ర్యాలీ




**చిగురుమామిడి మార్చి28 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమూడి మండలం ముది మాణిక్యం గ్రామంలో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు సమాజ సేవ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు.ఈ ర్యాలీని గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ గారు ప్రారంభించి,విద్యా దినుల సేవాభావాన్ని అభినందించారు.ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం పచ్చదనం పరిశుభ్రత, పారిశుద్ధ్యం, స్వచ్ఛభారత్, ప్లాస్టిక్ వినియోగం వినియోగం నివారణ,చెట్లు నాటడం,క్లీన్ అండ్ గ్రీన్ వంటి అంశాల పైన విద్యార్థినిలు నినాదాల ద్వారా, ప్లే కార్డుల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు .వారు పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రత పైన ప్రజలను ప్రేరేపించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసి సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహించాలని సందేశాన్ని విద్యార్థులు అందించడం జరిగింది.ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆల్ ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి రవీందర్ రెడ్డి గారు,అధ్యాపకులు,గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కరీంనగర్‌లో రోడ్డు భద్రత, చైల్డ్ హెల్ప్ (1098)పై అవగాహన కార్యక్రమం



**కరీంనగర్ క్రైమ్ మార్చి 28 ( జనం సాక్షి )**కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయం ముందు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ ఆటో, కార్ టాక్సీ యూనియన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రక్షణాత్మక డ్రైవింగ్ పాటించడం, ఎడమవైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని, అతివేగాన్ని నివారించాలని, సీట్ బెల్టులు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అజాగ్రత్త డ్రైవింగ్, క్రమశిక్షణ లోపం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. అలాగే డ్రైవర్లు యూనిఫాం ధరించడం తప్పనిసరి అని తెలిపారు.అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ విభాగం ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నంబర్ వినియోగంపై వివరించారు. తప్పిపోయిన పిల్లలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, మత్తు పదార్థాల ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్‌లు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది రమేష్, స్వప్న, కార్ టాక్సీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన వారికి

### రూ.10వేల జరిమానా.. ట్రాఫిక్ డ్యూటీలు

### ఎన్ టి పి సి ఎస్సై టి. ఉదయ్ కిరణ్

**గోదావరిఖని, జనంసాక్షి :**గత కొంతకాలంగా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వాహనదారులకు పోలీస్ స్టేషన్ లో కౌన్సెలింగ్ ఇచ్చిన తర్వాత న్యాయస్థానం లో వారిని ప్రవేశ పెట్టడం జరిగింది.గోదావరిఖని ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ వెంకట సచిన్ రెడ్డి మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి 10000 జరిమానా తో పాటుగా పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ, ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, రహదారిపై సిగ్నల్స్ ఉన్న దగ్గర ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన ప్లకార్డ్స్ పట్టుకొని ఒక రోజు మొత్తం వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే అనర్థాలు తెలియచేయాలని ఎస్సై టీ ఉదయ్ కిరణ్ ఆదేశాలిచ్చారు. మరొకసారి పట్టుబడినట్లైతే జైలు కు పంపిస్తామని హెచ్చరించారు. న్యాయస్థానం వారి ఆదేశానుసారం ప్ల కార్డ్స్ తో సిగ్నల్స్ దగ్గర నిల్చోబెట్టడం జరిగింది.



# నందిపేటలో ఇప్ప సార వ్యాఖ్యల లొల్లి

### మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పై వ్యాఖ్యలు సిగ్గుచేటు



నందిపేట్ మార్చి28 ( జనం సాక్షి). ఇటీవల అసెంబ్లీలో దివంగత నేత ఇందిరాగాంధీ పేరును ప్రస్తావిస్తూ ఇప్పసారా పథకం పెట్టి దానిపై ఇందిరా గాంధీ పేరును పెట్టేరు.... అంటూ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేసిన వాక్యాలపై తీవ్రంగా మండిపడుతూ... మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఫినాయిల్ బాటిల్ పట్టుకొని మండల కేంద్ర బస్టాండ్ ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ.... దివంగత నేత ఇందిరా గాంధీ పేరును ప్రస్తావిస్తూ వ్యంగ్యంగా మాట్లాడిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.... నీవు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసనసెగ తప్పకుండా తాకుతుందని హెచ్చరించారు. మీ బిజెపి పార్టీ అధినాయకులైన దివంగత నేత అటల్ బిహారీ వాజ్పేయి గారే ఇందిరా గాంధీని ఉక్కు మహిళతో పోల్చారని, ఇప్పసార పథకం పెట్టి దానికి ఇందిరా గాంధీ పేరు పెట్టేరు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసి ఎద్దేవ చేయడం ఎంత మట్టుతకు సమంజసం అన్నారు. నీ నోటికి ఏది వస్తే అది గల్లీ లీడర్ లాగా మాట్లాడుతూ, అసెంబ్లీలో వెనక ముందు ఆలోచించకుండా ఎవరిని పడితే వారిని విమర్శించడం నీకు పరిపాటి అయిపోయింది. ఖబర్దార్ రాకేష్ రెడ్డి ఇందిరా గాంధీ బడుగు బలహీన వర్గాల నేత అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల పార్టీ అని,నీకు చేతనైతే ఏదైనా అభివృద్ధి పై మాట్లాడు కానీ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న దివంగత నేత ను విమర్శిస్తే ఊరుకునేది లేదని , అందుకే ఈరోజు మండల కేంద్రంలో ఫినాయిల్ బాటిల్ పట్టుకొని నిరసన చేపడుతున్నామని, నీ మురికి నోరుని పినాయిల్ తో కడిగే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వావిలాల గ్రామంలో ప్రభుత్వ ఉచిత మెగా వైద్య శిబిరం



**జమ్మికుంట, మార్చి 28 (జనం సాక్షి):**తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టరు,జిల్లా వైద్యారోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా స్పెషలిస్ట్ ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ మెగా వైద్య శిబిరమునకు ముఖ్య అథితి గా వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి సర్పంచ్ కొండా అర్జున్, డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ కరీంనగర్ నుండి వచ్చిన ఆరు రకాల వైద్యుల సేవలు ఉపయోగించు కోవాలని వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు సూచించారు. ఎముకల,డెంటల్, కండ్ల, ప్రిడియాటిక్స్, గైనాకలజీ జనరల్ మెడిసిన్ లకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వైద్యులకు చూపించుకొని పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలియ చేశారు.ఈ వేసవి కాలంలో తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకి టోపీ, రూమలు ధరించాలని, రోజుకి మూడు నుండి ఐదు లీటర్లల మంచి నీరు త్రాగాలని, ఎండలేని సమయంలో వ్యవసాయ, ఉపాధి హామీ పనులు చేసుకోవాలని, డి హై డ్రెషన్ కాకుండా ఉండేందుకు ఓ ఆర్ యస్ ద్రావనాలను తీసుకోవాలని ప్రజలకు, గ్రామస్తులకు వారు సూచించిన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేశారు.37 మందికి ల్యాబ్ పరీక్షలు చేసి, వారి రక్త నమూ నాలను సేకరించి, పరీక్షల నిమిత్తం టి హబ్ కి పంపించారు.ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్,వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ,హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ సతీష్,హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ,సదానందం, స్పెషలిస్ట్ డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం లు రమ, కవిత, హైమావతి, రజిత, సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ రాజు గ్రామస్తులు తదితరులు.పాల్గొన్నారు

## గురుకుల ప్రవేశ పరీక్షా ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

**ముత్తారం మార్చి 28(జనంసాక్షి)**ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన విద్యారులు గురుకుల విద్యాలయాలలో ఐదొవ,ఆరోవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ ప్రతిభను కనబరిచారు. శార్వాణి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 12మంది విద్యార్థులు పరీక్ష రాయగా,12 మంది విద్యార్థులు వివిధ గురుకుల విద్యాలయాలలో సీటు సాధించారు.సీట్లు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు అభినందించారు. ఎన్నో ఏళుగా ఈ గ్రామానికి చెందిన విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తూ మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు.ఈ సందర్భంగా సీటు సహకరించిన కరస్పాండెంట్ శ్రీనివాస్ కు ఉపాధ్యాయులను విద్యారుల తల్లిదండ్రులు శనివారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తదితరులు తదితరులు పాల్గొన్నారు



## మహిళల విశ్రాంతి గదుల నిర్మాణానికి ఎన్‌టిపిసి భూమి పూజ

**గోదావరిఖని, జనంసాక్షి :**ఎన్‌టిపిసి రామగుండం సిఎస్ఆర్ చొరవ కింద గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళల విశ్రాంతి గదుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది.ఈ చొరవలో భాగంగా, ఎన్‌టిపిసి రామగుండం మొత్తం ?75.00 లక్షల ప్రాజెక్ట్ వ్యయంతో ఆరు పోలీస్ స్టేషన్లలో మహిళల విశ్రాంతి గదుల నిర్మాణానికి మద్దతు ఇస్తోంది. ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రాథమిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, అలాగే పోలీసు బలగంలోని మహిళా సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు, భద్రత, గౌరవాన్ని కల్పించడం.ఈ కార్యక్రమానికి ఎన్‌టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓహెచ్ఆర్ బిజోయ్ కుమార్ సికందర్‌తో పాటు ఏసీపీలు, డీసీపీలు, ఎస్‌హెచ్ఓలు, సీఎస్ఆర్ బృంద సభ్యులు కూడా పాల్గొన్నారు.సమాజ అభివృద్ధి పట్ల ఎన్‌టిపిసి రామగుండం నిరంతర నిబద్ధతను..నిత్యావసర సేవలలో మహిళల కోసం సమ్మిళిత, సహాయక మౌలిక సదుపాయాలను కల్పించడంపై దృష్టిని ప్రతిబింబిస్తుంది.





## రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

**రామడుగు(జనంసాక్షి):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుమల నవీన్ కుమార్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం




**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు మండలంలో 23 గ్రామ పంచాయతీలలో ఎన్నికైన వార్డు సభ్యులకి జనరల్ ఓరియెంటెడ్ శిక్షణా కార్యక్రమము రెండు విడతలుగా ఈ నెల 9 నుంచి 13వరకు , 23నుంచి 28వరకు మండలం కేంద్రంలోని రైతు వేదికలో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వార్డు సభ్యులు, మండల పంచాయతీ అధికారి శ్రావణ్ కుమార్, రామడుగు పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాస్, ట్రైనర్స్ జనార్ధన్, శ్రీనివాస్, శేఖర్ మహేష్, సంబంధిత గ్రామల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో ప్రభుత్వ ధర రాకపోవడంతో వారసంత వాయిదా

**ఎల్లారెడ్డిపేట, మార్చి 28, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్, గొల్లపల్లి గ్రామాలలో శనివారం గ్రామ పంచాయితీ నందు 2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన వార సంత వేలం ప్రభుత్వ ధర రాకపోవడంతో వారసంత వాయిదా వేశారు. బొప్పాపూర్ సర్పంచు ఇల్లందుల గీతాంజలి అధ్యక్షతన వేలం వేయగా ప్రభుత్వ అప్సెట్ రేట్ రానందున ఇట్టి వేలమును వాయిదా వేయడం జరిగింది. అలాగే గొల్లపల్లి గ్రామపంచాయతీ నందు వారసంత సర్పంచ్ కొండా రమేష్ గౌడ్ అధ్యక్షతన వేలం వేయగా 2,60,000 రావడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల క్రమము అప్సెట్ రేట్ రానందున ఇట్టి వేలమును వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎంపివో జోగం రాజు, ఉపసర్పంచు కొండాపురం వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, ప్రజలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## ఏడవ ఎనిమిదవ వార్డులలో ప్రజా పాలన పట్టణ ప్రగతి కార్యక్రమం

### హాజరైన మున్సిపల్ ఛైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**



మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా (99 రోజుల యాక్షన్ ప్లాన్) 7వ వార్డు తోపాటు ఎనిమిదవ వార్డులో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు,ఉట్లవరప్రదీప్,చింతల రాజు, గాజుల రాజమల్లు, బాకం సాయికిరణ్, తోర్రికొండ ప్రభాకర్,న్యాతరి శంకర్,మున్సిపల్ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు.పట్టణ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణను ,వైస్ చైర్ పర్సన్ పుష్పలతను ,వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్,వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు.

## నాలుగులేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**



కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని ఏప్రిల్ ఒకటిన దేశవ్యాప్తంగా బ్లాక్ డే విజయవంతం చేయాలని, ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ.కడారి సునీల్ పిలుపు నిచ్చారు.దేశవ్యాప్తంగా కార్మికులకు ఉద్యోగులకు నష్టదాయకమైనటువంటి నాలుగు లేబర్ కోడ్లు బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ పార్లమెంట్లో బిల్లు చేసి పారిశ్రామికవేత్త లకు లాభదాయకంగా మారుస్తున్న లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.అదేవిధంగా అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ పిలుపు మేరకు ఏప్రిల్ 1న దేశవ్యాప్తంగా బ్లాక్ డే అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంల ముందు పరిశ్రమల ముందు నిరసన కార్యక్రమాలు నల్ల బ్యాడ్జిలు పెట్టి తెలియజేయాలని ఏఐటియుసి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపునిచ్చారు.

## త్వరలో ఇంటి స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**ఎల్లారెడ్డిపేట, మార్చి 28, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఆడేపు అజయ్ అనే ఇందిరమ్మ లబ్దిదారు గృహన్ని శనివారం ఏఎంసి చైర్మన్ సాబేర బేగం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సాబేరా బేగం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్దిదారులను కోరారు. మండలంలో మొత్తం 49 ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు చేయడం జరిగిందని మిగతవి స్లాబ్ లేవల్లో ఉన్నాయన్నారు. ఏప్రిల్ మాసంలో రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు ఇల్లులేని నిరుపేదలకు, ఇంటి స్థలాలు లేనివారికి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించినట్లు తెలిపారు. ఇందిరమ్మ లబ్దిదారులకు నిర్మాణం విషయంలో గాని, ఇసుక బిల్లుల విషయంలో గాని సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్, పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు, ఏఎంసి ఉపాధ్యక్షులు గుండారి రామిరెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, గంట బుచ్చాగౌడ్, మెండే శ్రీనివాస్ యాదవ్, ఇమామ్, షకీల్, సంతోష్‌లు పాల్గొన్నారు.



## ప్రజాపాలన పేరు చెప్పుకుని కాంగ్రెస్ మోసం చేస్తోంది

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి) :**
ప్రజాపాలన పేరు చెప్పుకుని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. శనివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనే భయందోళనలకు గురి చేస్తున్నారని,, బీఆర్ఎస్ నాయకులపై పోలీసులతో దాడులకు ప్రేరపిస్తున్నారన్నారు. ఇటీవల బీఆర్ఎస్ ఎన్నికల్లో అనేక మంది పోటీ చేశారని గెలుపొందిన వారిని భయాందోళనకు గురి చేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పడం ఇండ్లను, క్వార్టర్స్‌ని కూలగొట్టడం జరుగుతుందని ఇదేనా మీ అభివృద్ధి కార్యక్రమాలా అని ప్రశ్నించారు. ఇటీవల కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయటం ప్రతి ఒక్కరి హక్కు అనే విషయం ప్రజాప్రతినిధులుగా గుర్తించుకోవాలే తప్ప దాడులు చేయడం అప్రజాస్వామికమని, ఇటీవల కార్పొరేషన్ ఎన్నికల్లో 18వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన గూడెల్లి రాంచందర్‌పై కాంగ్రెస్ కార్పొరేటర్ చక్రపాణి 26న రాత్రి దాడి చేశారని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేనని తప్ప దాడులకు తావులేదన్నారు. రౌడియిజం చేయాలకునే వారు ప్రజలకు సేవ చేయలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలను, మారుపేర్లను తదితర హక్కులపై పోరాటాల చేయాలే తప్ప దాడులు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో హామీలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్స్ మందలరమకిషన్ రెడ్డి, తాళ్ల చినరాజయ్య, మేడి సదానందం, గూడెల్లి రాంచందర్, ముక్కెర మొగిలి, పులి రాకేష్, ఉదయ్, ఎరవెల్లి శ్రీనివాస్‌రావు, కుమార్‌యాదవ్, కటకం సతీష్,బేతి చంద్రయ్య, గొడిసెలరవి, మోహన్, గౌస్, సంపత్, సాయి, శంకర్, ఠాగూర్, మహేందర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ బలపడితే కుటుంబం సమాజం దేశం బాగుపడతాయి

### లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు బండి వనజా

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి):**
స్త్రీని గౌరవించడం ముందు ఇంటి నుండే ప్రారంభం కావాలని, మహిళ బలపడితే కుటుంబం సమాజం దేశం బాగుపడతాయని ఎన్‌సిఓఎ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ బండివనజవెంకటయ్య అన్నారు. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక 8 ఇంక్లైన్ కాలనీలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పరిశ్రమలో పనిచేసే మహిళైనా, ఆఫీసులో ఉద్యోగం చేసే మహిళ అయినా, ఇంట్లో పని చేసే గృహిణి అయిన అందరు సమానమేనన్నారు. అణచివేత నుండి అంచలంచెలుగా ఎదుగుతూ భూగర్భ గనుల్లోనైనా, అంతరిక్షంలోనైనా అన్ని రంగాల్లో నేడు మహిళా ముందుందని కొనియాడారు. అమ్మాయి అయినా అబ్బాయి అయినా సమానంగా పనులు చెప్పాలని ఆస్తిలో సగం వాటా కల్పించా లన్నారు. ఆనంతరం మహిళలల చేసిన నృత్యాలు చూపరులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనితలలిత్ కుమార్, లక్ష్మీ నాగేశ్వరరావు, సుధా, జే.సునీత, షీలా సుజన్ మెహ్రా, క్లబ్ సెక్రెటరీ ప్రసాదిని తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి

## సుందరగిరి గొర్రెల,మేకల వారసంత కైవసం చేసుకున్న ఐలేని కిషన్ రెడ్డి 773000 కైవసం

### ఐలేని కిషన్ రెడ్డిని అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..

**చిగురుమామిడి మార్చి28(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గొర్రెల,మేకల వారసంత వేలాన్ని హుస్నాబాద్ కు చెందిన ఐలేని కిషన్ రెడ్డి గారు 773000 రూపాయలకు వేలం పాటను కైవసం చేసుకున్నారు.గత సంవత్సరం 7,00,000 పలకగా ఈ సంవత్సరం 73000 ఎక్కువగా పోవడం జరిగింది.ఈ వేలం పాటలో 6 మెంబర్స్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గొర్రెల మేకల వారసంత కైవసం చేసుకున్న ఐలేని కిషన్ రెడ్డిని అభినందిస్తూ, వారసంతని సక్రమంగా నడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి గారు,ఉప సర్పంచ్ మెడబోయిన రాజు వార్డు మెంబర్లు ఒంతడుపుల దిలీప్ శ్రీ మూర్తి శ్రీనివాస్, గిరబోయిన రవీందర్, పెసరి ప్రమీలశ్రీనివాస్ ల తోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్,కారబర్ అనురాధ గ్రామ ప్రజలు సుంకరి శ్రీనివాస్ గందె సంపత్ పెసరి శ్రీనివాస్ కక్కర్ల వెంకటేష్ మల్లారెడ్డి, నూనెగప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా పిట్టల మనోహర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనంసాక్షి)**

వేములవాడ బార్ కౌన్సిల్ ఎన్నికలు శనివారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి నేరెళ్ల తిరుమల గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా పిట్టల మనోహర్, ఉపాధ్యక్షులుగా గుంటి శంకర్, జనరల్ సెక్రెటరీగా భాను కృష్ణ, సంయుక్త కార్యదర్శిగా కనికరపు శ్రీనివాస్,కోశాధికారి శేఖర్, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా వంగల కర్ణ,మహిళా ప్రతినిధిగా అన్నపూర్ణ, సీనియర్ కార్యవర్గ సభ్యుడిగా అనిల్ కుమార్, జూనియర్ కార్యవర్గ సభ్యులుగా అనిల్,జూనియర్ మహిళా కార్యవర్గ సభ్యురాలు గా సరిత గెలుపొందినట్లు అయన తెలిపారు.వేములవాడ బార్ కౌన్సిల్లో 119 మంది సభ్యులు ఉండగా 116 మంది ఎన్నికల్లో పాల్గొన్నట్టు ఎన్నికల అధికారి తెలిపారు.పిట్టల మనోహర్ బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా గెలుపొందడంతో న్యాయవాదులు ఆయనను అభినందించారు.



## ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసిన కాంగ్రెస్ శ్రేణులు

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి):** కార్పోరేషన్ పరిధిల 20వ డివిజన్‌లో న్యూమారేడుపాకలో దుర్గం పోచయ్యకు ఇందిరమ్మ మంజురు అయింది. దీంతో శనివారం కాంగ్రెస్ శ్రేణులు, లబ్దిదారునితో కలిసి ముగ్గు పోశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ... రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని మంజూరు చేయించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను గుర్తించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ రమేష్ రెడ్డి, తుటి శ్రీనివాస్, నీలి రమేష్. రామ్ టెంకి నరేష్, రామ్ మూర్తి బబ్బి శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## శక్కర్‌నగర్‌రామాలయంలో పట్టాభిషేక వేడుకలు

**బోధన్, మార్చి 28 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ రామాలయంలో శనివారం సీతారాముల పట్టాభిషేక వేడుకలు ఘనంగా జరిగాయి.



పట్టాభిషేక కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన శ్రావ్య బ్రాడ్ క్యాస్టన్ టీవీ సీఈఓ పుచ్చకాయల ప్రకాష్ మాధవి లతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి కూరగాయల మార్కెట్ వేలం 1,21,000..

### వేలంపాటను కైవాసం చేసుకున్న సందవెని కనకయ్య

**చిగురుమామిడి మార్చి28(జనంసాక్షి):** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో 2026-27 సంవత్సరమునకు గాను ప్రతి సోమవారం ఉదయం నిర్వహించే కూరగాయల మార్కెట్ వేలము గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ సమక్షంలో శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ వేలంలో పాటలో 8మంది పోటీ పడగా చిగురుమామిడి గ్రామానికి చెందిన సందవేణి వెంకటయ్య 1,21,000 రూపాయలకు మార్కెట్ వేలము పాట పాడి దక్కించుకున్నారు.గత సంవత్సరం 89వేల ఒక వంద వేలం రాగా,ఈ సంవత్సరం ఆదాయం మరింత గణనీయంగా పెరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్,గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్,చిగురుమామిడి గ్రామవార్డు సభ్యులు పోతర్ల శివాంజ నేయులు,పోతారవేణి అనిల్,నాగేల్లి హరీష్,రాకం అనిల్ కుమార్,రాకం అంజమ్మ, చెరుకు సమ్మయ్య,గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ○పలు అధికారులకు వినతి పత్రాలు అందజేత



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి):** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో నెలకు మూడు మెడికల్ బోర్డులు 100శాతం చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి నిరసనగా టీబీజీకేస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. శనివారం వివిధ విభాగాల్లో జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్‌టియుసి గెలిసిన తర్వాత కార్మిక హక్కులను పాత్ర పెట్టడమే కాకుండా సింగరేణి నిర్వహణ కష్టతరమయ్యే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ 54వేల కోట్లు బకాయిలు పేరకపోయి కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని తీసుకువచ్చిన ఈ ప్రభుత్వానికి, సంఘాలకు బుద్ధి చెప్పే రోజు ఆసన్నమైందన్నారు. కార్మిక వర్గమంతా ప్రశ్నించాల్సిన అవసరం ఏర్పడదని వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులకు న్యాయం చేయకపోతే మరియు బకాయిలు చెల్లించకపోతే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించొద్దని దీనిలో భాగంగా ఈ నెల 30న సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం ఆఫీసుల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి నాయకులు ఐ. సత్యం, అబ్బు శ్రీనివాసరెడ్డి, చంద్రయ్య,చెల్పూరి సతీష్, మామిడి తిరుపతి, అనిల్ రెడ్డి హరి ప్రసాద్, శ్రీనాథ్, బేతి రవితేజ, బొడ్డు రమేష్, పిట్ కార్యదర్శులు వెంకటేష్, దాసరి శ్రీనివాస్, నాగరాజు, శశాంక్, సంపత్ రెడ్డి, మార్క నరేష్ రాజు ,రామ్‌చరణ్, ధరణి మల్లేశ్వరరావు, లింగారెడ్డి, బురికి రమేష్, శ్రీనివాస్, సుమన్, చెలుపూరి సతీష్ కనపర్తి సురేష్, సంపత్ రెడ్డి, గడప కనకయ్య, రాజేందర్, అనిల్, సతీష్, రవి, మోహన్, చందు, రాజ్ కుమార్, కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే ఆర్జీ-3 ఏరియాలో వివిధ విభాగాల అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ నాయకులు ఈసంపల్లి రమేష్ హాజరై మాట్లాడుతూ...ప్రతినెల రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించాలని, మెడికల్ అన్ ఫిట్ చేయబడిన కార్మికుడి వారసులు సింగరేణి నియమ,నిబంధనల మేరకు అర్హత కలిగి, ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి తక్షణమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని తదితర సమస్యలపై వెంటనే పరిష్కరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, రవీందర్, చంద్రయ్య, దేవరకొండ తిరుపతి, చెల్ల మల్లేష్, అనిల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సేవలను సద్వినియోగం చేసుకోండి!



**చొప్పదండి , మార్చి 28( జనంసాక్షి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సంఘం రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాలని సహకార సంఘం ఇన్చార్జ్ జమున రాణి పేర్కొన్నారు .శనివారం సహకార సంఘం 75వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు ప్రభుత్వానికి వారధిలా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని చొప్పదండి సహకార సంఘం అన్ని విధాలుగా రైతులకు సేవలు అందిస్తూ జాతీయ స్థాయి అవార్డులు పొందడం గర్వకారణం అని పేర్కొన్నారు. సహకార సంఘం ద్వారా రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించాలని సకాలంలో చెల్లించని వారిపై సహకార చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .కార్యక్రమానికి హాజరైన మాజీ చైర్మన్లు వెలమల్లారెడ్డి ,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిలు మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులకు అధికారులకు సిబ్బందికి మధ్య ఉన్న సమన్వయం వల్లనే సహకార సంఘానికి పలుమార్లు ఉత్తమ సహకార సంఘం అవార్డులు వచ్చాయని సహకారం సంఘం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .అనంతరం గత పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్షిక నివేదికను సంఘ కార్యదర్శి కళ్యాణ్ తిరుపతిరెడ్డి చదివి వినిపించగా సభ్యులందరూ అర్షద్వానాల మధ్య ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ డి సి ఓ గుర్రం ఇంద్రసేనారెడ్డి, మాజీ బాలకవర్గ సభ్యులు ముద్దం మహేష్ గౌడ్, గుర్రం ఆనంద్ రెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి ,బండారి కొమురయ్య ,గుర్రం సునంద ,దుర్గం పద్మ ,నాంపల్లి మల్లయ్య, రేవల్లి బాలయ్య, లంబు రాజిరెడ్డి ,సత్తు నరసయ్య మంగళరం మల్లారెడ్డి ,కౌన్సిలర్లు గుర్రం రాజేందర్రెడ్డి ,రాజన్నల రాజు పిట్టల వెంకటేష్ ,మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య నాయకులు తిరుపతి పెరుమళ్ళ గంగయ్య, ముద్దసాని రంగయ్య, శ్రీనివాస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.